VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

రిజిస్టర్డ్ నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: సోమవారం; మే 10; 1954 ★ సంచిక 35

వియత్‌మిన్ నాయకులకు చౌ ఎన్‌లై విందు

జెనీవా, మే 8

జైనా ప్రధాని చౌ ఎన్‌లై నేటి సాయంత్రం వియత్‌మిన్ ప్రతినిధుల గౌరవార్థం తన బసలో విందు చేశాడు.

వియత్‌మిన్ ఉపప్రధాని ఫామ్‌వాన్‌డాంగ్, జెనీవా మిత్రులూ విందుకు హాజరయ్యారు. వియత్‌మిన్ ప్రతినిధులతో ఇప్పటికే సన్నిహితంగా వున్న చౌ ఎన్‌లై కలకదం ఇదే మొదటిసారి.

ఫ్రెంచి ఇండియా సమస్యపై పారిస్‌లో సంప్రదింపులు

ఫ్రెంచి రాయబారి పారిస్ పయనం

బొంబాయి, మే 8

ఫ్రెంచిఇండియా బలగల సమస్యపై భారత ఫ్రెంచి ప్రభుత్వాలమధ్య జరిగే సంప్రదింపులలో పాల్గొనేందుకుగాను భారతదేశంలోని ఫ్రెంచి రాయబారి యస్. ఆస్ట్రోరోగ్ నేడు పారిస్‌కు బయలుదేరి వెళ్ళారు. భారత ప్రభుత్వం తరపున సహకారరంగ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆర్. కె. సెల్వరాయ్ పాల్గొంటారు.

ఇండోచైనాలో తక్షణ యుద్ధ విరమణకు ప్రాన్సు నిరాకరణ

లావోస్, కాంబోడియాను మొదట వియత్‌మిన్ సేనలు ఖాళీ చేయాలట

జనరల్ డికాస్ట్రీస్ ఖైదీగా వియత్‌మిన్‌ల కైవసం

డీన్‌బీన్‌ఫూలో ఫ్రెంచి సైనికాధికారి: వార్సా రేడియో ప్రకటన

లండన్, మే 8

డీన్‌బీన్‌ఫూ దుర్గానికి సైన్యాధిపతిగా వున్న జనరల్ క్రిస్టియన్ డికాస్ట్రీస్ వియత్‌మిన్ సేనల ఖైదీగా చిక్కాడని వార్సా రేడియో నేటిరాత్రి ఒక ప్రకటన చేసింది.

వియత్‌మిన్ వార్తాసంస్థ ప్రకటించిన సైవార్త పెకింగ్ ద్వారా వార్సా చేరింది.

డీన్‌బీన్‌ఫూ పతనపరచు కొన్న వార్తను ప్రకటించుతూ వియత్‌మిన్ రేడియో ఇలా ప్రకటించింది.

"మూంగ్‌తాస్ రంగంలో శత్రు సైన్యాలన్నీ లొంగిపోయాయి. ఫ్రెంచి కమాండర్ కూడా లొంగిపోయాడు."

స్థానిక కాలమాన ప్రకారం నిన్న సాయంత్రం అయిదు గంటలకు డీన్‌బీన్‌ఫూ పతనమయిందని వియత్‌మిన్ రేడియో ప్రకటించింది. తెల్లజెండాలు ఎగురవేయడంతో ఆకాశస్థానాలనుంచి ఫ్రెంచి సైనికులు లొంగిపోయారని కూడా తెలియ జేసింది.

డీన్‌బీన్‌ఫూ యుద్ధం ప్రారంభం అయిన నాటినుండి 17 పదాతిదళాలు నాశనమయ్యాయని వియత్‌మిన్ ప్రతినిధి ఒకరు తెలియ జేశారు. ఇందులో 7 గాలి గుమ్మటపు దళాలు మూడు ఫిరంగి దళాలు కూడా వున్నాయి.

ఈ యుద్ధంలో ఫ్రెంచి విమానాలను 57 ని కూల్చడం నాశనంచేయడం జరిగిందనికూడా తెలియజేశాడు.

డీన్‌బీన్‌ఫూ వియత్‌మిన్ సేనల వశం అవడంవల్ల ఫ్రెంచి సైన్యం సుమారు 14 వేలమంది నష్టపోయిందని అనుకొంటున్నారు. ఇండోచైనాలో ఫ్రాన్సు ఉపయోగించే సైన్యంలో ఇది ఇరవయ్యో వంతట. ఉత్తర ఆఫ్రికాలోని సేనలు వారిస్థానే ఫ్రెంచి ప్రభుత్వం నియమించుతుంటది. అయితే డీన్‌బీన్‌ఫూలో యుద్ధం చేసిన లాంటి అనుభవజ్ఞులయిన సైనికులు దొరకరని భావిస్తున్నారు.

ఫ్రెంచివలస దేశాలలోని, గాలి గుమ్మటపు సేనలలోని మంచి సైనికులంతా ఈ యుద్ధంలో నష్టపోయింది ఫ్రాన్సు.

డీన్‌బీన్‌ఫూలో నాల్గు వేలమంది చనిపోయినవారు, గాయపడినవారూ ఉంటారనీ, 8 వేలమంది వియట్ మిన్ ఖైదీలు అయి వుంటారనీ ఇండోచైనాలోని ఫ్రెంచి ముఖ్య సేనాని హెచ్‌నేవారే అంచనా వేశాడు.

వియత్‌మిన్ సేనలలో 100 కి పజి మంది కన్పడ్డారని ఫ్రెంచి సైన్యాధికారి ఒకరన్నారు.

మిన్న మిన్న గాయాలు కూడా కల్పుకుంటే 50 వేలమంది వియత్‌మిన్ నష్టపడినట్లు ఇతడు చెప్పాడు. డీన్‌బీన్‌ఫూపై మొత్తం దాడి చేసిన వియత్ మిన్ సైనికుల సంఖ్య 50 వేలని ఫ్రెంచి అధికారులే చెప్పుతున్న విషయం పాఠకులకు విదితమే.

సింహళ ముఖ్యమంత్రి సీ.ఆర్. బండారునాయకే నేడు తన మంత్రివర్గ సభ్యులలోని ముగ్గురు తమ పదవులకు రాజీనామా ఇచ్చినట్లు ఆదేశించాడు. హోంమంత్రి కాజ్ ఆక్బర్, రవాణా మంత్రి జె.ఆర్. జయవర్ధనే, ఆహారశాఖామంత్రి జి. గున్.

రాష్ట్రాల పునర్విభజన సంఘం

మే 11 నుండి మద్రాసులో విచారణ ప్రారంభం

మద్రాసు, మే 8

రాష్ట్రాల పునర్విభజనసంఘంవారు మే 11 న మద్రాసువచ్చి నాలుగు రోజులపాటు అక్కడ విచారణ సాగిస్తారు. తర్వాత మీరు రెండు నెలలపాటు దక్షిణాదిన పర్యటిస్తారు.

'ఇసబెల్లా' కేంద్రం వియత్‌మిన్ సేనల వశం?

పారిస్, మే 8

డీన్‌బీన్‌ఫూ సమీపంలోని 'ఇసబెల్లా' విషయం ఏమీ తెలియడంలేదని ఇక్కడ అంటున్నారు. ఫ్రెంచి ప్రభుత్వంతో ఈ ప్రదేశానికి వేడియో సంబంధం తెగిపోయిందట.

యుద్ధం యింకా కొనసాగుతూనే వుందని ఇండోచైనాలోని ఫ్రెంచి ముఖ్యసేనాని నవ్వారే అన్నాడు. డీన్‌బీన్‌ఫూ వియత్‌మిన్ సేనల వశం కావడానికి సైనా సహాయమే గాజణమని నిందించాడు

ఇసబెల్లా దుర్గంలోని రెండు వేల మంది ఫ్రెంచి సైనికులు గత రాత్రి వియత్ మిన్ సేనలను భేదించుకొని వెళ్ళడానికి ప్రయత్నించి విఫలమయ్యారు.

ఇందులో ఎక్కువమంది జర్మను సైనికులున్నారట. వారికి ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో పనిచేసిన కర్నల్ ఆండ్రీ లాలాండే నాయకత్వం వహించాడు. "వియత్‌మిన్ సేనల శ్రేణిని భేదించడం అసాధ్యమయింది. ఇక మీకు వర్తమానం పంపడం అసాధ్యం" అని ఇతడు తన తుది సందేశంలో తెలియజేశాడు.

ఇసబెల్లా డీన్ బీన్ ఫూ దుర్గానికి ఆగ్నేయాలు దూరంలో వుంది. ఇది వియత్‌మిన్ సేనల వశమైన పుంటుందని ఫ్రెంచి అధికారులు భయపడుతున్నారు.

డీన్‌బీన్‌ఫూ వియత్‌మిన్ వశం

ఆ తర్వాతనే యుద్ధవిరమణ ప్రసక్తి అని ఫ్రెంచి విదేశమంత్రి వివరణ

జెనీవా, మే 8

ఇండోచైనాలో తక్షణ యుద్ధవిరమణకు ఫ్రెంచి విదేశాంగ మంత్రి బిదా నేడు నిరాకరించాడు. లావోస్, కాంబోడియాలనుండి వియత్ మిన్ ప్రజాసేనలు మొదట ఖాళీ చేసిన తర్వాత అప్పుడు అంతర్జాతీయ అజమాయిషీక్రింద యుద్ధవిరమణ జరగాలి అని అన్నాడు. జెనీవాలో జరుగుచున్న త్రోమ్మిదిరాజ్యాల సభలో బిదా ఫ్రాన్సు పథకాన్ని పై విధంగా వ్రేలియజేశాడు.

నేడు ఇండోచైనాపై జెనీవాలో సమావేశం ప్రారంభమయినపుడు ఫ్రెంచి విదేశాంగమంత్రి ఇండోచైనా సమస్యా పరిష్కారానికి తమపథకాన్ని తెలియజేశాడు.

ఈ సమావేశానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ అధ్యక్షత వహించాడు. ఈ సభలలో బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, చైనా, వియత్‌నామ్, లావోస్, కాంబోడియా, వియత్‌మిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అయిన వార్తను ఆధారంచేసుకొని కొందరు పారిస్‌లో కమ్యూనిస్టు యువజన సంస్థ కార్యాలయంపై దాడిచేసి విసిరారు. మరొకచోట కమ్యూనిస్టు వార్తా కార్యాలయంపై బాంబు విసిరారు. కిటికీలు, గోడ బ్రద్దలైనాయి. అప్పటికి కార్యాలయంలో ఎవరూ లేనందున ఎవరికీ అపాయం కలగలేదు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడెన్, సోవియట్ విదేశాంగమంత్రి మాలాటోవ్ ఒకరి తర్వాత ఒకరు ఈ సభలకు అధ్యక్షత వహించుతారు.

సభ ప్రారంభమయ్యేముందు, కార్యక్రమ విధానం గురించీ వీరిద్దరూ 20 నిమిషాలు చర్చించారు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి తమ పథకాన్ని ఇలా వివరించాడు;

"లావోస్, కాంబోడియాల నుండి వియత్‌మిన్ సేనలను ఖాళీచేసిన తర్వాత అంతర్జాతీయ అజమాయిషీ క్రింద యుద్ధ విరమణ జరగాలి.

"వియత్ నామ్‌లో ఉభయ పక్షాల సైనికాధిపతులు అంగీకరించిన స్రాంతాలలో వియత్‌మిన్ సేనలు పరిమితమై యుండాలి."

తక్షణ యుద్ధ విరమణకు ఫ్రెంచి విదేశాంగ మంత్రి నిరాకరించాడు. సైనికుల, పౌరుల 'క్షణం'ను గ్యారంటీ చేసే యుద్ధ విరమణనే తాను అంగీకరించుతానని అన్నాడు.

రాజకీయ సమస్యలను క్రమంగా పరిష్కరించుకోడానికి ఒక "పరివర్తనా దశ" కావాలని బిదా అన్నాడు. ప్రజలు ఎన్నికలద్వారానే న్యాయమైన పరిష్కారాన్ని సాధించడం వీలవుతుందన్నారు.

గత మార్చిలో ఫ్రెంచి ప్రధాని లానియల్ చేసిన సూచనలను అనుసరించియే బిదా వైవిధ్యంగా సూచించాడు.

బిదా పథకంలో వియత్ నామ్ విభజన సూచన లేదు.

ఫ్రెంచి విదేశాంగమంత్రి బిదా ఇంకా ఇలా అన్నాడు.

"అందుకే అనుకూలమైన పరిష్కారం కావాలని మేం కోరుతున్నాం.

"యుద్ధవిరమణ జరిగిన తర్వాత, ఆది దురుపయోగం కాకుండా వియత్ నామ్ ప్రజల రక్షణకు తిరుగులేని హామీ ఈయాలి.

'క్షణాన్ని అంగీకరించితే ఇందుకు అవసరమైన చర్యలు తీసుకొంటాం."

వియత్ నామ్ విషయమై బిదా తన సూచనలను యిలా వివరించాడు.

1. ఈ సమావేశం నిర్ణయించిన వివిధ రంగాలలోని "రెగ్యులర్ సేనలను" గుర్తుకూర్చడం. ఉభయ పక్షాలసేనాధిపతులు తియారు చేసిన పథకాలను ఆధారం చేసుకొని ఈపని జరుగుతుంది.

2. పోలీసులను, అక్రమ (ఇర్రెగ్యులర్) సేనలను నిరాయుధం చేయడం.

3. ఖైదీలను, నిర్బంధింపబడిన పౌరులను విముక్తి చేయడం.

4. ఈ చర్యలన్నింటికైనా, అంతర్జాతీయ కమిటీల పెట్టినం.

5. ఈ బడంబడికపై సంతకాలు జరగగానే యుద్ధవిరమణ.

6. బడంబడికపై సంతకం జరిగిన తర్వాత నిర్ణీతకాలం తేదీనుండి సైనికులను గుమిగూర్చడం, నిరాయుధీకరణ ప్రారంభం కావాలి.

కాంబోడియా, లావోస్‌లనుండి రెగ్యులర్ సైన్యాలు అక్రమ సైన్యాలు వెళ్ళిపోవాలని బిదా అన్నాడు.

సైనిక బడంబడికను ఈ సభలో ప్రాన్సూనే జేశాతి గ్యారంటీ చేయాలని అన్నాడు.

డీన్‌బీన్‌ఫూలో పోరాడిన ఫ్రెంచి సైనికులకు బిదా అభినందనలను తెలియజేశాడు.

యుద్ధ విరమణ ఒడంబడికకు ఈ క్రింది రెండు షరతులుకూడా అవసరమని బిదా అన్నాడు.

1. న్యాయమైన సుస్థిరసైనశాంతిని ఇండోచైనాలో తిరిగి నెలకొల్పడం.

2. అవసరమైన గ్యారంటీ లిచ్చుట ద్వారా తిరిగి ఇచ్చట శాంతికి భగ్నం కల్గకుండా చూడటం.

యుద్ధం జరుగుతున్నా వియత్నాం స్వాతంత్ర్యాన్ని గుర్తించామని బిదా అన్నాడు.

వియత్‌మిన్‌లకు కమ్యూనిస్టుదేశాలు సహాయం చేస్తున్నాయని బిదా ఆరోపించాడు.

"ఇది ఇండోచైనాలో రాజ్యాల స్వాతంత్ర్యాన్ని గురించి గాక, అందులోని సహజసంపదను కాజేయాలని, ఆ ప్రజలను పాలించాలనీ ఉద్దేశించినట్లు కన్పడుతుంది. అందుచే స్వేచ్ఛా దేశాలు మోసపోరాదు. ప్రాన్సు దాని అనుబంధ రాజ్యాలు స్వాతంత్ర్య రక్షణకు పోరాడుతున్నాయి. అందుకే ఈసభ, రక్షణ పొందులతో ఆధారపడి ఇండోచైనాలో యుద్ధ

(మిగతా 4 వ పేజీలో)

భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఉద్యోగుల కోర్కెలు

అక్టోబరు 2వ తేదీ లోపల తీర్చకపోతే ప్రత్యక్షచర్య తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 8

సెంట్రల్ సేకమిన్ సిఫారసును అనుసరించి తమ కోర్కెలను అక్టోబరు 2 వ తేదీ లోపున ప్రభుత్వం తీర్చని పక్షంలో ప్రత్యక్ష చర్యకు పూనుకోగలమని తెలుపుతూ అఖిలభారత రైల్వే మంత్రిత్వ శాఖ ఉద్యోగుల సంఘ వార్షిక మహాసభ నేడొక తీర్మానం చేసింది.

మహాసభకు ముందు సంఘానికి చెందిన 50 శాఖలనుండి ప్రతినిధులు ఊరేగింపుగా మహాసభ ఆవరణకు వచ్చారు. ఊరేగింపుకు ఇష్టపటిలకూ అధ్యక్షుడుగా వున్న డాక్టర్ లంక సుందరం అధ్యక్షత వహించారు.

వచ్చే సంక్షోభానికి ప్రాధాన్యమైంటు సభ్యురాలైన శ్రీమతి తారకేశ్వరి సిన్హా అధ్యక్షురాలుగానూ, శ్రీమతి ఆర్. జి. యాదవ ప్రధాన కార్యదర్శిగానూ ఎన్నుకోబడ్డారు.

కేరళలో సాగుకు లాయకైనభూమి లెక్కతీయడం అవసరమని డాక్టర్ లోహియా ప్రభుత్వాన్ని కోరారు.

ఫ్రెంచి వోటమికి అమెరికా అదుర్దా

వాషింగ్టన్, మే 8

డీన్ బీన్ ఫూలో ఫ్రెంచిసేనల పరాజయ వార్త వినగానే వాషింగ్టన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. అధ్యక్షుడు ఐసెన్‌హోవరు, ఉపాధ్యక్షుడు నిక్సన్, డల్లెస్, రక్షణశాఖ కార్యదర్శి విల్సన్, అడ్మిరల్ ఆర్థర్ రాడ్‌ఫర్డ్ మొదలగువారు సమావేశంలో పాల్గొన్నారు.

ఇండోచైనాలో యుద్ధ విరమణకు ఫ్రెంచివారు తేగల సూచనలను, ఆగ్నేయాసియా రక్షణ వీర్పాట్లకు అమెరికా కొత్త సూచనలను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తుంది.

ఇండోచైనా శాంతి సంభాషణలలో పాథెట్‌లావోస్, ఖ్మేర్‌లు పాల్గొనుటకు అభ్యంతరం

జెనీవా, మే 8

ఇండోచైనా శాంతి సంభాషణలలో ఖ్మేర్, పాథెట్‌లావోస్‌రాష్ట్రాలు పాల్గొనడానికి వీలులేదని మూడు పెద్దరాజ్యాలూ నిర్ణయించినట్లు వొక అమెరికను వ్యాఖ్యాత ప్రకటించాడు.

అన్నాం రాష్ట్రంలో వీట్ మిన్, కాంబోడియాలో ఖ్మేర్, లావోస్‌లో పాథెట్‌లావోస్ అనువని విముక్తిఉద్యమాలు. ఇండో-చైనా శాంతిసంభాషణలలో తమ ప్రతినిధులనుకూడా తీసుకోవాలని ఖ్మేర్, పాథెట్ లావోస్‌లు జెనీవాసభకు తెలిపాయి. ఆ కోరికను చైనా ప్రతినిధులు సమర్థిస్తారనీ ఆ సమస్యను తర్వాత తెస్తారనివారు చెప్పారు.

ఆ రాష్ట్రాలు చర్చలలో పాల్గొనడానికి ప్రాన్సు సమ్మతించవని ఫ్రెంచి ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉత్తరకొరియాపై దాడికి ఆయుధాలు

కావాలని సింగ్మన్ రీ ప్రార్థన

సియోల్, మే 8

కొరియా ద్వీపకల్పాన్ని కాపాడుకోవడానికి ఆయుధాలనిమ్మని సంయుక్త కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ అమెరికా ప్రభుత్వాన్ని అధికారిక ఒక ప్రకటన చేశాడు.

అమెరికా గాని, వి. రా. సు. గాని శాశ్వతంగా ఇక్కడ సైన్యాల నుంచలేకపోవచ్చునని, లేకపోతే మన్ని ఆయుధాలిస్తే దేవుడు మనలేచిపడ్డాడు ఉత్తరకొరియాను కూడా ఆక్రమిస్తానని ఆయన అన్నాడు.

"విజయమో, మీర మరణమో" అని తన ప్రజలతోఆడిపోతున్నదని రీ చెప్పాడు.

ఎవరూ మరవగూడదు.

అక్కడ కన్నడిగులు, మహారాష్ట్రీయులు, ఆంధ్రులు, కలిసిపుండటంవలన ఆంధ్ర ఆంధ్రులు యే తెప్పిరగడేపేవారో ఆ రాష్ట్రంలో రాజకీయాలు కలుషితమౌతాయి.

పునర్విభజన సంఘం సమర్పించిన సిఫారసులపట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వుండరాదు. ఆంధ్రులు,

1954 మే 10 ఆదివారం
జయ సంవత్సర
వైశాఖ శుద్ధ
అష్టమి ప. 3-39
ఆశ్లేష ప. 11-54
కర్కాటక రాశి ప్రవేశం

విశాలాంధ్ర

10-5-51 నాటి సంచిక

నూతన వత్సరం

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన సందర్భంగా ఆంధ్ర ప్రభుత్వానికి అనేక పనులు విన్నవించాలని ఆరాటంగా వుంటోంది.

క్రిందటి శాసనసభా సమావేశాలలోనే ఆంధ్ర వైశాల్యంపైన కొన్ని కొత్త పన్నులు విధించడానికి మంత్రివర్గం ముస్తాబయింది.

వైశాల్యంపైన భారమోపకుండా అనవసర ఆదాయాన్ని సమకూర్చుకోడానికి అనేక మార్గాలుండగా వాటి జోలికి పోక, ఉన్నటువంటి ఆదాయాన్ని సక్రమంగా ఖర్చుపెట్టక, అసలే పన్నుల భారంతో క్రుంగిపోతున్న వైపులపై కొత్తపన్నులు విధించడానికి వీల్లేదని అప్పట్లో ఆంధ్ర ప్రజలేసిన ఆంక్షాలను ఫలితంగా మంత్రివర్గం కాస్త వెనకడుగువేసింది. అంతేగాని అసలు దుర్బుద్ధి మాత్రం లోలోపల అలానే వుండిపోయింది.

తత్ఫలితమే ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పన్ను బిల్లు.

1947 ఆగస్టు 15 తర్వాత కొత్తగా ఏర్పర్చిన నీటి వనరుల క్రిందగానీ, ముఖ్యంగా సౌకర్యాల క్రిందగానీ అదనంగా ఫలసాయం పొందుతున్న భూములపై యీ అభివృద్ధి పన్ను విధిస్తామని ఆంధ్ర ప్రభుత్వం యీ బిల్లులో ప్రకటించింది. ఈ సదుపాయాల వల్ల ఆదనంగా నచ్చిన ఆదాయమెంతో అంచనా వేసి, దానికి 25 రెట్లు భూమి ధరగా నిర్ణయించి. దాంట్లో భూమి భాగంచేసుకోడానికైన ఖర్చు మినహాయించి, నికర ధరలో సగం మొత్తాన్ని 30 వాయిదాలపై అభివృద్ధి పన్నుగా చెల్లించాలని ఆ బిల్లు వివరిస్తున్నది.

ఇకముందు కట్టబోయే ప్రాజెక్టులకూ, పెట్టబోయే పంపింగ్ స్కీములకూ, కల్గించబోయే ముఖ్యమైన వసతులకూ అన్నిటికీ యిలాగే పన్ను విధించబడుతుంది.

దీన్నిబట్టి వైశాల్యం ఎంత అధిక మొత్తాన్ని పన్నుగా ప్రభుత్వానికి చెల్లించవలసివస్తుందో తేలిగ్గానే అవగాహన చేసుకోవచ్చు.

ముఖ్యమైన సవరణాన్ని రద్దు చేస్తే నాలుగైదు కోట్లకు తగ్గని అదాపస్తుందనీ, దాంతో ఎన్నో అభివృద్ధి ప్రణాళికలను అమలు పర్చవచ్చుననీ ఆంధ్రవైశాల్యం ఆందోళన చేస్తున్నదే!

దుబారా ఖర్చులు తగ్గించి, ఉన్న ఆదాయాన్ని పొదుపుగానూ, సక్రమంగానూ ఖర్చుపెడితే చాలు పబ్బును పోదుపు చేసుకోవచ్చని ఆంధ్ర ప్రజలు మొత్తుకుంటున్నదే!

ఈ సలహాలను పాటించకుండా, ఆంధ్ర ప్రభుత్వం కొన్ని పన్నులు విధించడానికి తయారవడం సాహసమేనని చెప్పాలి.

రానున్న రోజులు ప్రారంభంకాకా, అర్థికంగా అసలే గడ్డుగా కన్పడుతున్నాయి. అర్థిక సంక్షోభం దేశాన్ని ఆవరించుకు వస్తున్నది. ప్రజలలో కొనుగోలుశక్తి గణనీయంగా క్షీణించి పోయింది. ఇలాంటి సందర్భంలో వైశాల్యంపైన కొత్త పన్నులు విధించబూనడం చాల ఘోరం.

ఆంధ్ర ప్రభుత్వం ఈ కొత్త పన్నుల ఆలోచనను మానుకోవాలి. ఒకవేళ మంత్రివర్గం మానుకోకుండా మంకుతనానికి పోతే ఆంధ్ర శాసనసభ్యులైనా యీ పన్నుల ప్రతిపాదనను ఓడించాలి.

అలా ఓడించినప్పుడే ఆంధ్ర శాసనసభ ఆంధ్ర ప్రజల అభిప్రాయాన్ని సరిగా ప్రతిబింబించిన దౌతుందని విన్నవిస్తున్నాం.

కొత్తగూడెంలో మే దినోత్సవం

కొత్తగూడెం, మే 7

కొత్తగూడెం కార్మికులు మేకిస్తోన్న వాన్ని అతి వైభవంగా జరుపుకున్నారు. ఉదయం 7 గంటలకు యూనియన్ ఆఫీసులో యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ బాబయ్యగారు ఎర్రజండా ఎగుర వేశారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ సత్యనారాయణగారు మే డే యొక్క అంతర్జాతీయ ప్రాముఖ్యతను వివరించారు.

తదుపరి పి. యస్. స్టాంప్, బ్లాక్ స్మిత్, వర్క్‌షాప్, హాస్పిటల్ గాజుల రాజంబస్తీ, ఆంధ్రా క్యాంపు తదితర డిపార్టుమెంట్లలో పలువురు కార్మిక నాయకులు ఎర్రజెండా ఎగురవేశారు. పట్టణంలో ఎక్కడ చూచినా ఎర్రజెండాలే.

మెషిన్ మైనింగ్ వర్క్‌షాపులలో వివిధ శాఖలలోనున్న ఉద్యోగస్థులందరు మే దినోత్సవంలో పాల్గొన్నారు. టీ పార్టీ ఇవ్వడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రత్యేకించి సభలు ఏర్పాటు చేయబడ్డాయి. మెషిన్ మైనింగ్ షాపులో పగలు 12 గంటలవరకు సభ జరిగింది. దూర శ్రవణ యంత్రము ఆవర్భవించింది. వివిధ డిపార్టుమెంట్లలోను ఫలహారములు పంచి పెట్టబడ్డాయి. బ్యాండు వాయిద్యంతో ప్రతి డిపార్టుమెంటులోను కార్మికులు వెళ్ళి వుండాలు ఎగురవేశారు.

బొగ్గుగని కార్మిక నాయకుడు అమర జీవి డి. వేమనరెడ్డి ఘాటోసు ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపు జరిపిన అనంతరం శ్రీ బాబయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. వైశాఖబొగ్గుగని కార్మికసంఘ చైర్మన్ కొత్తగూడెం గని కార్మికులకు పంపిన మేడినోట్సవ సందేశం శ్రీ సత్యనారాయణ గారు చదివి వినిపించారు. శ్రీ టి. బి. విశ్వనాథంగారు వైశాఖశేఖంలో గత సంవత్సరం జరిగిన మే దినోత్సవానికి హాజరైన అనుభవాలు చెప్పారు. శ్రీ సత్యనారాయణ, కొమరయ్యగార్లు ప్రసంగించుతూ లేబర్ వూల్ విధానాన్ని రద్దుచేయాలని ఈ విధానానికి కారకులైన ఇబ్బాక్స్ కంపెనీని తీసివేయాలని హెచ్చరించారు. అనంతరం స్థానిక బుర్రకథ దళంవారిచే 'అమరజీవి' బుర్రకథ చెప్పబడింది.

ఇతరచోట్ల

మేడినోత్సవ సందర్భంలో ఇంకా ఈ దిగువచోట్ల ఊరేగింపులు సభలు జరిగాయి.

జగ్గన్నపేట, చింతలపల్లి, మల్లికపురం, వజ్రపుపాడు, నైకరూరు, ఆత్కూరు, కాజ, యింటూరు, బిళ్ళారి, జనగాం, బోయగూడ (సికింద్రాబాద్)

మల్లవోలులో జండా ప్రతిష్టాపనబరిగింది. పిఠాపురంలో మెగాఫోను ద్వారా ప్రచారం జరిగింది.

నందిగామ కేంద్రంలో: ఉ. నాగేశ్వరరావు నాయకత్వాన దళం బయలు దేరింది. ఈదుమూడిలో 8 మంది ఊరేగింపు జరిపి జండా ప్రతిష్ట చేసి వీధి కేంద్రాలలో మెగాఫోను ప్రచారం చేశారు. కృష్ణాపురంలో 15నుండి ఊరేగి, జండా ప్రతిష్ట చేశారు. దిరిసేపల్లిలో పతాకావిష్కరణమంటి ఊరేగి జండా ప్రతిష్ట చేశారు. నందిగామలో జండా ప్రతిష్ట జరిగింది. 14 మంది ఊరేగింపు కేంద్రాలలో కరపత్రాలు చదివారు. బోడవాడలో జండాప్రతిష్ట జరిగింది. పోలాబిల్లపల్లి గ్రామంలో 10 మంది ఊరేగింపు జరిపి జండాప్రతిష్ట చేశారు.

విశాఖపట్నం

ఆంధ్ర యూనివర్సిటీ ఎదుట ఆంధ్ర శేషవల్ కోజిల్ కోర్ ఏర్పాటయిన వాయు బుయాకరించిన హోటి ఆవిష్కరణని నవంబర్ శ్రీ ప్రకాశం 7 వ తేదీ ప్రారంభోత్సవం చేశాడు.

శ్రీ అన్నే వెంకటేశ్వరరావు ప్రభృతుల విడుదల

ఏలూరు, మే 7

ఏలూరు తాలూకా శ్రీపర్రు బంజరు భూమి వివాదం సంబంధంలో అరెస్టుచేయబడిన జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ అన్నే వెంకటేశ్వరరావు గారు మరి 27 మంది రైతులు నిన్న బ్యూమానుపై విడుదల చేయబడ్డారు. మరి ముగ్గురికి బ్యూమాను నిరాకరింపబడింది. పోలీసులు పెట్టిన కొమ్మి కేసులో ఇంకా 9 గురు హాజరుకావలసిన వారున్నారట. (వి. వి.)

అతివాద పార్టీలతో లోక్‌పార్టీ సహకరించదు

ఆంధ్ర లోక్‌పార్టీ రాజకీయ సభలో ఆచార్యరంగా ప్రకటన

తెనాలి, మే 8

రైతుల శ్రేయోభివృద్ధికి వ్యతిరేకమైన మార్క్సిస్టు సిద్ధాంతాలను విశ్వసించే కమ్యూనిస్టులతోగాని, సోషలిస్టులతోగాని కృషికార్ పార్టీకి పొత్తు కుదరదని ఆచార్య రంగా నిన్న యిక్కడ ప్రారంభమైన ఆంధ్రరాష్ట్ర కృషికార్ లోక్ పార్టీ ప్రథమ రాజకీయ మహాసభ అన్యక్షోపన్యాసంలో తెలియ జేశారు.

ఆచార్య రంగా యింకా యిలా ప్రసంగించారు:

అన్యాయమైన మార్కిడి పద్ధతుల ద్వారా రైతులు శ్రేయించినదానికి తక్కువ విలువ, ఇతర వర్గాలవారు శ్రేయించినదానికి ఎక్కువ విలువ ఇవ్వబడుతున్నది. వివిధ వర్గాల శ్రమను సమానంగా రూపొందించడానికై ప్రపంచ వ్యవసాయోత్పత్తిదారుల సంస్థ నాయకత్వాన జరుగుతున్న ఉద్యమంలో మనం పాల్గొనాలి.

కార్మికులు వీ ఆర్థిక స్వాతంత్ర్యం కావాలని పోరాడుతున్నారో ఆ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని రైతాంగం యేనాటి నుండో అనుభవిస్తున్నది. దానిలోని బాగోగులను రైతాంగం చవిచూచి అంతకంటె ఉన్నతమైన సౌభాగ్యాన్ని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని సాధించడానికి రైతులు ప్రక్రియ సల్పుతుండగా, స్వేచ్ఛాసుఖాలను, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఎలుక వాటి కొరకు పోరాటం సలుపుతున్న కార్మికవర్గ నాయకత్వాన్ని రైతాంగం ఎందుకంగీకరించాలి? కార్మికులకు నాయకత్వం వహించడానికి రైతుల అవ్వలుకాదు?

కొత్త పన్నులకు వ్యతిరేకత

ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పన్నులు, నీటి తీరువా పెంపకాన్ని వ్యతిరేకిస్తూ యీనాటి నీటి తీరువాలు నీటి కరులు పెరిపొందించడానికిగాని రైతే నేజి సౌకర్యాలను పెంపొందించడానికిగాని వినియోగపడటంలేదని, అంతేగాక ప్రజలు పన్నులు తగ్గించమని కోరుతుండగా పన్నులు పెంచడం భావ్యం కాదని రంగా అన్నారు. భూదానోద్యమమే చాలదనీ, ధనదాన, గృహదాన, శ్రేష్ఠదానాలు వుద్యమాలు ప్రారంభించాలని అన్నారు.

ఆంధ్ర రాజధాని సమస్య ప్రస్తావిస్తూ తమపార్టీ వైఖరి ఆనేకి దురభిప్రాయాలకు తావిచ్చిందనీ, గతాన్ని మరచి యిక ముందైనా నాతగదాలు లేకుండా శాసనసభ్యులు, నాయకులు ప్రజల సమస్యా పరిష్కారానికి పూనుకోవాలన్నారు.

కల్లుగీతకు అవకాశమివ్వడమో లేక గీతపనివాండ్రకు జీవనభృతి కల్పించడమో చేయకపోతే గీత పనివాండ్రు సత్యాగ్రహం చేయడం సముచితమేనని రంగా అన్నారు.

భారతదేశం అంతర్జాతీయ రాజకీయాలలో తటస్థవిధాన మవలంబించుతూ తెట్టుకూటమిని విస్పష్టం చేయడానికి కృషి చేయాలని కోరారు.

రంగాగారి అధ్యక్షోపన్యాసానికి ముందు శ్రీ యలవర్తి శ్రీరాములుగారు సభికులకు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. భారత కిసాన్ సమ్మేళనం కార్యదర్శి శ్రీ జె. పటేల్ మహాసభను ప్రారంభించారు.

మీరట్‌లో ఒక క్లీడు గుమాస్తాను కోర్టు సమీపంలో ఎవరో కత్తితో పొడిచారు.

♦ ♦ ♦

అమ్మాయిల స్త్రీల సమస్యపై భారత పార్లమెంట్ సభ్యురాండ్ల మధ్య ఢిల్లీలో సమావేశం జరుగుతోంది.

♦ ♦ ♦

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వాయు భాగస్వామ్యపై రెండురోజులలూ చర్చలు సాగిస్తున్నారు.

తెలంగాణా ప్రజాసేవకులపై తారు మారుగరుంటేవి దొంగ కేసులు

లింగంపల్లి హత్యకేసులో అరుగురు నిందితులు నిర్దోషులని సెషన్సు జడ్జి

హైద్రాబాద్, మే 5

హైద్రాబాద్ జిల్లాజడ్జి, సెషన్సుజడ్జి అయిన శ్రీ నందగిరి వెంకట్రావుగారు శ్రీ మోని చంద్రయ్య, మరి అయిదుగురి మీదా పోలీసులు చెల్చిన హత్యకేసును కొట్టి వేస్తూ వారిని విడుదలచేయాలని తీర్పులిచ్చారు. నిందితుల తరపున శ్రీ మనోహరరాజ్ సాక్సేనా వాదించారు.

పోలీసుల ఆరోపణ యిది:

1950 నవంబరు 18 వ తేదీన కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ బిల్లామోని చంద్రయ్య, బ్లాశివ, వెంకట్‌రెడ్డినరసింహ, పోచమోని జంగయ్యగార్లు లింగంపల్లి గ్రామంమీద దాడి చేశారు. పట్వారీ వెంకటరెడ్డిని లాక్కుపోయి కాల్చి చంపివేశారు. ఈ ఆరోపణలలో సాక్ష్యానికి పోలీసులు ఏదుగురిని తెచ్చారు. వైఘటనలో జల్లామోని చంద్రయ్య, బ్లాశివ, వెంకటరెడ్డిగార్లు పాల్గొనినట్లు ఒక్క సాక్ష్యం కూడ లేదు. మిగిలిన ముగ్గురి విషయంలో గుర్తింపు సాక్ష్యం తప్ప మరొకటిలేదు. ననసింహం అనే నిందితుడు ఈ హత్యకు ముందురోజున తనకు కనిపించి పలేలు ఊళ్ళో ఉన్నాడా యని అడిగినట్లు జంగయ్య అనే అతని సాక్ష్యం. లింగంపల్లిలో పటేల్, పట్వారీలు వేరుగా వున్నారు. పటేలున్నాడా యని అడగడానికి పట్వారీని చంపడానికే సంబంధము ఏమిటనీ, ఆసాక్ష్యానికి విలువలేదనీ సెషన్సు జడ్జి తీర్పులో వ్రాశారు. ఇంక నరశింహచినవాని భార్య శ్రీమతి రుక్కమ్మ ఘటనాకాలంలో అక్కడనే వున్నదన్నారు. కాని, యీ మె వారిని చూపలేకపోయింది. ఫశ్వాలేదనీ, నిందితుల్ని చూపమనీ పదిమార్లు చెప్పాక ఆమె యీధాలాపంగా తోచిన వాళ్ళని చూపింది. ఆమె చూపిన బాలయ్య (పోచమోని జంగయ్య) ఆ సమయంలో నిందితుల వరసలో ఆఖరున వున్నాడు. బ్రహ్మయ్య అనే సాక్షి ఘటనాకాలం రాత్రినేళేనకే నిందితుల్ని గుర్తుపట్టలేనన్నాడు. పీటన్నింటికి తోడు పోలీసుల ఎఫ్, ఐ. ఆర్. లో (ఫస్టు ఇన్ఫర్మేషన్ రిపోర్టు) ఈ నిందితుల పేర్లే లేవు. ఘటన జరిగిన మరునాడు పోలీసుల ముందు తన వాజ్మూలం ఇస్తూ రుక్కమ్మ నిందితులపేర్లు నుదాహరించనే లేదు. ఒక ప్రమాదకరమయిన పార్టీకి చెందినవాళ్లురైతుగుర్తుతో ఇంటికివచ్చారని మాత్రమే ఆమె చెప్పింది. మొత్తంమీద సాక్ష్యం అంతా విన్నాక పోలీసు కేసును నమ్మడానికి వీలులేకుండా సెషన్సు జడ్జి నిందితులందరినీ విడిచి పెట్టాలని తీర్పు చెప్పారు.

శ్రీ అమృతలాల్‌కు కరీంనగర్ సన్మానం

కరీంనగర్, మే 4

కరీంనగర్‌లో ప్రజల ప్రియతమ నాయకుడు శ్రీ అమృతలాల్ గారికి స్వాగతం యిస్తూ మే 1 వ తేదీన బహిరంగసభ జరిగింది.

శ్రీ అమృతలాల్ గారు మూడేళ్ళుగా జైలులో వున్నారు. వారి విడుదలకై తెలంగాణా ప్రజ అవిరళాంధోళన జరిపారు. ఎట్టకేలకు ప్రజాందోళన విజయంపొంది శ్రీ లాల్ విడుదల అయ్యారు. వారికి కరీంనగర్ కార్మిక సంఘాలన్నీ స్వాగతం ఇచ్చాయి. బహిరంగసభకు ముందు రెండు ఫ్లాగంగుల పూడ్చుల ప్రజలు వెంటాడుతుండగా శ్రీ లాల్‌గారిని కారులో పూరేగించారు.

సభలో శ్రీ పి. చొక్కారావు, అమృతలాల్ గార్లు మే దిన ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యసించారు.

చెరియాల చంద్రయ్యగారిపై పోలీసు అమీను దౌర్జన్యం

చెరియాల, మే 5

ఏప్రిల్ 24 వ తేదీన అరెస్టు చేయబడిన శ్రీ చంద్రయ్య (కమ్యూనిస్టు కార్యకర్త) గారిని జనగామ తాలూకా చెరియాల పోలీసులు సబ్‌జైలుకు వప్పచెప్పారు.

కాని, మే 1 వ తేదీన మునగబు కోర్టు హాజరు శ్రీ చంద్రయ్యగారిని 8 రోజులపాటు పోలీసు స్వాధీనం చేశారు. అమీను వారిని చెరియాల తీసుకువెళ్ళారు.

పోలీసు స్టేషనులో నాలుగవ తేదీ వరకు శ్రీ చంద్రయ్యగారిని తీవ్రంగా కొట్టారు. ఫలితంగా ఆయన రక్తం కక్కుకొన్నారు. లిండి తినలేనిస్థితిలో వున్నారు.

జైరాంపల్లినుండి కొందరిని పిలిచి వీరిపై పోలీసు తేవలచిన హత్యకేసులో సాక్ష్యం చెప్పవలసిందని నిన్నటినుంచి ఇబ్బంది పెడుతున్నారు.

చిత్రాల పున్నయ్య గారిపై శిక్ష రద్దు

హైద్రాబాద్, మే 5

జస్టిస్ ఖుర్ హుస్సేన్, శ్రీనివాసాచారిగార్లు నేడు శ్రీ చిత్రాల పున్నయ్యగారిమీద నల్లగొండజిల్లా మేజస్ట్రేటు విధించిన రెండేళ్ళ జైలుశిక్షను కొట్టివేసి నిందితుని విడుదల చేయాలని చెప్పారు.

ప్రాసిక్యూషను కేసు ఇది.

శ్రీ చిత్రాల పున్నయ్య ముగ్గురు అనుచరులను తీసుకొని దేవరకొండ తాలూకాలోని రామంతపురం గ్రామం వచ్చి వెంకటలక్ష్మి అనే ఆయనను ఇంటి నుంచి పిలిచాడు. వెళ్ళాడు. అరుపు నిలు కించాడు. ఆమెను బలాత్కారంగా తనుబుటలు రంగించడానికి వచ్చాడు. దానితో ఒకడుగున వెంకటరెడ్డిం అనే అతడు రాయిరంగంజనే ఆయన చేర నుంచి లక్షలు తీసుకొని వెంకటలక్ష్మి పాట్లబాడికి కాల్చాడు.

ఈ నేరాభారోపణను నిరూపించేటం కుకు పోలీసులు మొత్తం 11 మంది సాక్షుల్ని తెచ్చారు. సాక్షులలో ఒక్కడైన పోలీసుపటేలు తాను వెంకటరెడ్డి చూపుల్రుతులులో వుండగా చూశానని, అప్పుడు ఆయన తనను కాల్చినట్లుగా వీరిక్షేపాన్ని చెప్పానని అన్నాడు. అయితే పోలీసుపటేలు పంపిన రిపోర్టులోనే తయారయిన ఎఫ్. ఐ. ఆర్. లో ఈ నిందితుల పేర్లేలేవు. అందుచేత సాక్ష్యం నమ్మడానికి వీలులేదని జడ్జీలు కొట్టివేశారు. ప్రత్యక్ష సాక్షిని చెప్పిన తోకల ముల్లాబడ్డికూడా తాను కాల్పుల ధ్వని విన్నానన్నాడేగాని కాల్చిం దెవరో చూడలేదన్నాడు. గాయపడిన వెంకటరెడ్డికూడా తన వాజ్మూలంలో తనను వెంకటరత్నంఅనే అతను కాల్చా డనిమాత్రమే చెప్పాడు. వీటన్నిటిని పట్టి నిందితుడు నేరం చేసినట్లు రుజువు కాకపోవడంవల్లనే ఆయనను విడిచి పెట్టాలని తీర్పు నిచ్చారు.

నిందితుని తరపున శ్రీ మనోహర రాజ్ సాక్సేనా వాదించారు.

అమెరికా అధ్యక్షునికి హిందూమహాసభ హెచ్చరిక

పాకిస్తాన్‌తో సంధికి ఆక్షేపణ

హైద్రాబాద్, మే 8

అఖిలభారత హిందూమహాసభ 31 వ మహాసభ నేడు నాలుగు తీర్మానాలను ఆమోదించింది.

వానిలో ఒకదానిలో అమెరికా అధ్యక్షుడుపెక్ హోవర్‌పాకిస్తాన్‌కు సైనిక సహాయం ఇవ్వడంవలన ప్రపంచంలో ప్రజాతంత్ర వ్యవస్థ బలహీన పడుతూం దని హెచ్చరించింది.

వేరొకదానిలో శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ, కె. యన్. ధరవ్ (బొంబాయి ఆడ్వొకేట్)గార్ల మృతికి సంతాపం తెలిపారు.

హైద్రాబాదు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రక్కనున్న భాషాప్రాంతాలతో కలిపివెయ్యాలనీ, నిజాముకు రాజప్రముఖ గిరీ రద్దుపరచాలనీ మూడో తీర్మానం కోరుతూంది.

పాక్ - అమెరికా సంధి ద్వారా భారతదేశంలో అమెరికను మతబోధకుల ఉనికి దేశశ్రేయానికి భంగకరం గనక వారి కార్యక్రమాలను నిషేధించాలని నాలుగో తీర్మానం కోరుతూంది.

అమెరికా అధ్యక్షునికి హిందూమహాసభ హెచ్చరిక

పాకిస్తాన్‌తో సంధికి ఆక్షేపణ

హైద్రాబాద్, మే 8

అఖిలభారత హిందూమహాసభ 31 వ మహాసభ నేడు నాలుగు తీర్మానాలను ఆమోదించింది.

వానిలో ఒకదానిలో అమెరికా అధ్యక్షుడుపెక్ హోవర్‌పాకిస్తాన్‌కు సైనిక సహాయం ఇవ్వడంవలన ప్రపంచంలో ప్రజాతంత్ర వ్యవస్థ బలహీన పడుతూం దని హెచ్చరించింది.

వేరొకదానిలో శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ, కె. యన్. ధరవ్ (బొంబాయి ఆడ్వొకేట్)గార్ల మృతికి సంతాపం తెలిపారు.

హైద్రాబాదు రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రక్కనున్న భాషాప్రాంతాలతో కలిపివెయ్యాలనీ, నిజాముకు రాజప్రముఖ గిరీ రద్దుపరచాలనీ మూడో తీర్మానం కోరుతూంది.

పాక్ - అమెరికా సంధి ద్వారా భారతదేశంలో అమెరికను మతబోధకుల ఉనికి దేశశ్రేయానికి భంగకరం గనక వారి కార్యక్రమాలను నిషేధించాలని నాలుగో తీర్మానం కోరుతూంది.

తల్లిదండ్రుల లోపాలనుంచి సంతానానికి రక్షణ

ప్రత్యేక వివాహాల బిల్లుకు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి సమర్థన గెలుపు

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, మే 7

ప్రత్యేక వివాహాల చట్టం ప్రకారం కొన్ని రకాల వివాహాలు చెల్లకపోయినా అట్టి దంపతులకు కలిగిన సంతానాన్ని చెలివేయడానికి వీలులేదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్యగారు ప్రత్యేక వివాహాల బిల్లుకు ప్రవేశపెట్టిన సవరణ రాజ్యసభలో నెగ్గింది.

న్యాయశాఖామంత్రి మున్ష గువారు ఈ సవరణను ఎంత తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ లాభంలేకపోయింది. సవరణకు అనుకూలంగా 2గ ప్రతికూలంగా 25 ఓట్లు వచ్చాయి.

భార్యా భర్తలలో ఒకరు ఎడ్డివారు (ఇడియట్) కాని, పిచ్చివారు కాని అయినపుడు ఈ బిల్లు ప్రకారం ఆవివాహం రద్దు అవుతుంది; కాగా ఆట్టివారికి కలిగిన సంతానాన్ని మాత్రం సక్రమమైన దిగానే ఈ బిల్లు గుర్తిస్తోంది. పోతే మిగతా కారణాలవల్ల వివాహం రద్దు అయిన దంపతులకుకలిగిన సంతానాన్ని ఈ బిల్లు అక్రమ సంతానంకింద జమకడుతోంది.

వివాహాలు ఏ కారణం వల్ల రద్దు అయినప్పటికీ అట్టి దంపతులకు కలిగిన సంతానాన్ని అక్రమ సంతానం అనడానికి వీలులేదు అని శ్రీ సుందరయ్యగారి సవరణ నిర్వచిస్తోంది.

ఈ బిల్లుకు అనేక అవరోధాలు కలిగించడం కోసం అధ్య సవరణలు ప్రతిపాదిస్తున్న పెద్దలలో కొందరూ, హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణను ప్రతిఘటించే పెద్దలలో కొందరూ ఈ బిల్లులోని కొన్ని సూత్రాలను బలపరుస్తున్నారు. ఇది పైకి విస్పష్టంగా కనిపించినా ప్రత్యేక వివాహాల చట్టాన్ని ఆమోదించాం కాబట్టి ఇంక ధర్మశాస్త్ర క్రోడీకరణ బిల్లు అవసరంలేదని రేపు వాదించే నిమిత్తమే మీరీ సాము ఈ బిల్లును సమర్థిస్తున్నారని అభిజ్ఞులంటున్నారు.

వ్యవసాయదారులయిన క్షత్రియస్కూలు సంబంధించిన సూత్రంపైన నిన్న జరిగిన సభ్యులలో రెండు రకాల వాదనలు గోచరించాయి. యస్సత్రియస్కూలు బాగా పెంచివస్తున్నాయి నిజానికి ఈ బిల్లుకూ వాళ్లకూ లేశమైనా ఆభ్యంతరం కాబట్టి, ఆ విధంగా బిల్లును డెబ్బటీయడంకోసం వాళ్ళు సమావేశం జరుగుతోంది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వాయు భాగస్వామ్యపై రెండురోజులలూ చర్చలు సాగిస్తున్నారు.

తెలంగాణా ప్రజాసేవకులపై తారు మారుగరుంటేవి దొంగ కేసులు

లింగంపల్లి హత్యకేసులో అరుగురు నిందితులు నిర్దోషులని సెషన్సు జడ్జి

హైద్రాబాద్, మే 5

హైద్రాబాద్ జిల్లాజడ్జి, సెషన్సుజడ్జి అయిన శ్రీ నందగిరి వెంకట్రావుగారు శ్రీ మోని చంద్రయ్య, మరి అయిదుగురి మీదా పోలీసులు చెల్చిన హత్యకేసును కొట్టి వేస్తూ వారిని విడుదలచేయాలని తీర్పులిచ్చారు. నిందితుల తరపున శ్రీ మనోహరరాజ్ సాక్సేనా వాదించారు.

పోలీసుల ఆరోపణ యిది:

1950 నవంబరు 18 వ తేదీన కమ్యూనిస్టుపార్టీకి చెందిన శ్రీ బిల్లామోని చంద్రయ్య, బ్లాశివ, వెంకట్‌రెడ్డినరసింహ, పోచమోని జంగయ్యగార్లు లింగంపల్లి గ్రామంమీద దాడి చేశారు. పట్వారీ వెంకటరెడ్డిని లాక్కుపోయి కాల్చి చంపివేశారు. ఈ ఆరోపణలలో సాక్ష్యానికి పోలీసులు ఏదుగురిని తెచ్చారు. వైఘటనలో జల్లామోని చంద్రయ్య, బ్లాశివ, వెంకటరెడ్డిగార్లు పాల్గొనినట్లు ఒక్క సాక్ష్యం కూడ లేదు. మిగిలిన ముగ్గురి విషయంలో గుర్తింపు సాక్ష్యం తప్ప మరొకటిలేదు. ననసింహం అనే నిందితుడు ఈ హత్యకు ముందురోజున తనకు కనిపించి పలేలు ఊళ్ళో ఉన్నాడా యని అడిగినట్లు జంగయ్య అనే అతని సాక్ష్యం. లింగంపల్లిలో పటేల్, పట్వారీలు వేరుగా వున్నారు. పటేలున్నాడా యని అడగడానికి పట్వారీని చంపడానికి సంబంధము ఏమిటనీ, ఆసాక్ష్యానికి విలువలేదనీ సెషన్సు జడ్జి తీర్పులో వ్రాశారు. ఇంక నరశింహచినవాని భార్య శ్రీమతి రుక్కమ్మ ఘటనాకాలంలో అక్కడనే వున్నదన్నారు. కాని, యీ మె వారిని చూపలేకపోయింది. ఫశ్వాలేదనీ, నిందితుల్ని చూపమనీ పదిమార్లు చెప్పాక ఆమె యీధాలాపంగా తోచిన వాళ్ళని చూపింది. ఆమె చూపిన బాలయ్య (పోచమోని జంగయ్య) ఆ సమయంలో నిందితుల వరసలో ఆఖరున వున్నాడు. బ్రహ్మయ్య అనే సాక్షి ఘటనాకాలం రాత్రినేళేనకే నిందితుల్ని గుర్తుపట్టలేనన్నాడు. పీటన్నింటికి తోడు పోలీసుల ఎఫ్, ఐ. ఆర్. లో (ఫస్టు ఇన్ఫర్మేషన్ రిపోర్టు) ఈ నిందితుల పేర్లే లేవు. ఘటన జరిగిన మరునాడు పోలీసుల ముందు తన వాజ్మూలం ఇస్తూ రుక్కమ్మ నిందితులపేర్లు నుదాహరించనే లేదు. ఒక ప్రమాదకరమయిన పార్టీకి చెందినవాళ్లురైతుగుర్తుతో ఇంటికివచ్చారని మాత్రమే ఆమె చెప్పింది. మొత్తంమీద సాక్ష్యం అంతా విన్నాక పోలీసు కేసును నమ్మడానికి వీలులేకుండా సెషన్సు జడ్జి నిందితులందరినీ విడిచి పెట్టాలని తీర్పు చెప్పారు.

శ్రీ అమృతలాల్‌కు కరీంనగర్ సన్మానం

కరీంనగర్, మే 4

కరీంనగర్‌లో ప్రజల ప్రియతమ నాయకుడు శ్రీ అమృతలాల్ గారికి స్వాగతం యిస్తూ మే 1 వ తేదీన బహిరంగసభ జరిగింది.

శ్రీ అమృతలాల్ గారు మూడేళ్ళుగా జైలులో వున్నారు. వారి విడుదలకై తెలంగాణా ప్రజ అవిరళాంధోళన జరిపారు. ఎట్టకేలకు ప్రజాందోళన విజయంపొంది శ్రీ లాల్ విడుదల అయ్యారు. వారికి కరీంనగర్ కార్మిక సంఘాలన్నీ స్వాగతం ఇచ్చాయి. బహిరంగసభకు ముందు రెండు ఫ్లాగంగుల పూడ్చుల ప్రజలు వెంటాడుతుండగా శ్రీ లాల్‌గారిని కారులో పూరేగించారు.

సభలో శ్రీ పి. చొక్కారావు, అమృతలాల్ గార్లు మే దిన ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యసించారు.

చెరియాల చంద్రయ్యగారిపై పోలీసు అమీను దౌర్జన్యం

చెరియాల, మే 5

ఏప్రిల్ 24 వ తేదీన అరెస్టు చేయబడిన శ్రీ చంద్రయ్య (కమ్యూనిస్టు కార్యకర్త) గారిని జనగామ తాలూకా చెరియాల పోలీసులు సబ్‌జైలుకు వప్పచెప్పారు.

కాని, మే 1 వ తేదీన మునగబు కోర్టు హాజరు శ్రీ చంద్రయ్యగారిని 8 రోజులపాటు పోలీసు స్వాధీనం చేశారు. అమీను వారిని చెరియాల తీసుకువెళ్ళారు.

పోలీసు స్టేషనులో నాలుగవ తేదీ వరకు శ్రీ చంద్రయ్యగారిని తీవ్రంగా కొట్టారు. ఫలితంగా ఆయన రక్తం కక్కుకొన్నారు. లిండి తినలేనిస్థితిలో వున్నారు.

జైరాంపల్లినుండి కొందరిని పిలిచి వీరిపై పోలీసు తేవలచిన హత్యకేసులో సాక్ష్యం చెప్పవలసిందని నిన్నటినుంచి ఇబ్బంది పెడుతున్నారు.

చిత్రాల పున్నయ్య గారిపై శిక్ష రద్దు

హైద్రాబాద్, మే 5

జస్టిస్ ఖుర్ హుస్సేన్, శ్రీనివాసాచారిగార్లు నేడు శ్రీ చిత్రాల పున్నయ్యగారిమీద నల్లగొండజిల్లా మేజస్ట్రేటు విధించిన రెండేళ్ళ జైలు

"మారణాయుధాలను పూర్తిగా నిషేధించాలి"

పీలేరులో 2,500 మందితో జరిగిన బహిరంగసభలో తీర్మానం

పీలేరు, మే 8

ఆటం, హైడ్రోజను బాంబులను పూర్తిగా నిషేధించాలని కోరుతూ, గత మంగళవారం ఇచ్చట 2,500 మందితో జరిగిన బహిరంగ సభలో తీర్మానించబడింది.

చిత్తూరు జిల్లా శాంతికమిటీ అధ్యక్షులు శ్రీ వి. వి. కొండారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మాట్లాడుతూ, శాంతి కమిటీలో ఆన్నిపార్టీలు, పార్టీలకు చెందినవారు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు వి. గోవిందరాజులు, జె. పి. నారాయణరెడ్డిగార్లు సభలో ప్రసంగించారు.

కాశ్మీరునుండి అమెరికా పరిశీలకులను వెంటనే వెనుకకు రప్పించుకోవాలని అమెరికా రాయబారిని కోరుతూ తీర్మానించబడింది. ఇండోచైనాలో తక్షణం యుద్ధవిరమణ జరిపి, అగ్రరాజ్యాలు శాంతియుత పరిష్కారానికి రావాలని, పాక్ - అమెరికా సైనిక సంధిని వ్యతిరేకిస్తూ, గోవా-పాండిచ్చేరి నుండి విదేశీస్థులు వూర్తిగా వపలిపోవాలని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేయబడ్డాయి.

సభానంతరం 'శాంతినాటకసంఘం' వారు ఆచార్య ఆత్రేయ రచించిన "విశ్వశాంతి" ని ప్రదర్శించారు.

విశాఖ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

ఆటం, హైడ్రోజన్ బాంబు ప్రయోగాలను వెంటనే ఆపాలని కోరుతూ, ఇటీవల జరిగిన వివాహపట్నం మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

"ప్రపంచ ప్రజలు తమత్రీవ్ర అసమ్మతిని తెలియజేసి, బలవని వారిస్తున్నా, అమెరికన్ ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆటం, హైడ్రోజన్ బాంబు ప్రయోగాలపట్ల మా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే ఈ మారణాయుధాల ప్రయోగాలను ఆపుచేయాలన్న ప్రధాని

హైదరాబాద్, విజయవాడ, మద్రాసు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గా దత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన

నవరత్న కల్ప

కనిపెట్టినవారు ఇండియాలో ముఖ్య నగరములలో ప్రతిసెల పర్యటించెదరు. వారిని దిగువహోట్లు చూడండి.

తాజ్ మహల్ హోటల్; 88 ఆఫ్ఘన్ స్ట్రీట్, సికింద్రాబాద్, ఫోన్ : 7474. ప్రతిసెల 10 మధ్యాహ్నం. 11 తేదీలలో

కైకకమ్ హోటల్ : సుమతి బిల్డింగ్; గాంధినగర్, విజయవాడ-2 ఫోన్;286 ప్రతిసెల 12, 13 తేదీలలో

అంబాసడర్ హోటల్: 151,మౌంట్ రోడ్, మద్రాసు ఫోన్ : 86923. ప్రతిసెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు. ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥కు సంప్రదించండి

వై పెదవ్యాలు గమనించి ఆరితేరినవారి వైద్యసలహాను తీసుకోండి.

నవరత్న కల్ప వాడండి,

అది కుజములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము. దినుసు జబ్బులకు అమోఘ నివారణి : గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రపంచమైనది. ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, సేలం, ఉదకమండలం, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం ఫ్యాంపుల అడ్రసుకు ఉచిత క్యాటలాగుకు వ్రాయండి :

Manager :
NAVRATNA KALPA PHARMACY
Jullundur City, (India)
Grams : Navratna. — Phone. 401

పాలేర్లకు రోజువారీ జీతం, నెల దినాలు సెలవులు యివ్వాలి

సత్తెనపల్లితాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ తీర్మానం

సత్తెనపల్లి, మే 8

గుంటూరుజిల్లా సత్తెనపల్లితాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యవర్గ సమావేశం మొన్నను శ్రీ జువ్వా నూర్య నారాయణగారి అధ్యక్షతను జరిగింది.

ఈవాడు పాలేర్లను, వ్యవసాయ కూలీలను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమగ్రంగా చర్చించి దిగువ తీర్మానాలు ఆమోదించారు.

ఆన్ని వ్యవసాయపు పనులు చేయ గలిగిన పాలేర్లకు భోజనం, బట్టలు యిస్తూ పనిలోనుకు రు 1-8-0 చొ॥ యి వ్వా లనీ, సంవత్సరంలో నె ల సెలవు దినాలు యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

వెంకటాయపాలెం రిజర్వు ఫారెస్టు లోనున్న సాగుకు లాయక్తైన 20 వేల ఎకరాల భూమిని వేపలకు సాగుకు యిప్పించాలనీ, అందు నిమిత్తం ప్రభుత్వంతో రాయబారాలు జరపాలనీ నిర్ణయిస్తూ తీర్మానించారు.

ఇంకా స్థలాలపై వెసాల్టీలు రద్దు చేయాలనీ, బోదనంపాడు రెస్టుకు భూములు సాగు చేస్తున్న వేపలకు కలుగజేసే ఆటంకాలు ఆపు చేయాలనీ కోరుతూ మరికొన్ని తీర్మానాలు ఆమోదించారు.

లేగుంట్లపాడు గ్రామంలో చోరీ

వెయ్యి రూపాయలు నగదు బంగారువస్తువు అపహరణ

నెల్లూరు, మే 7

నెల్లూరుజిల్లా లేగుంటపాడుగ్రామంలో శ్రీ గునుపాటి రామచంద్రయ్యగారి ఇంట్లో మొన్నను దొంగలు పడి సుమారు వెయ్యి రూపాయిలు నగదు వెయ్యికైపైగా విలువచేసే బంగారు వస్తువులు, బట్టలు అపహరించారు. శ్రీ గునుపాటి రామచంద్రయ్యగారు తాలూకా కమ్యూనిస్టు, ప్రజాసంఘాల నాయకులు. లేగుంటపాడులో చాలకాలంగా భూస్వాములకు, ప్రజలకు మధ్యనున్న స్థానిక తగాదాలే యీ చోరీకి కారణమని ప్రజలలో వదంతిగా వుంది.

మద్యనిషేధచట్టంపైరామమూర్తి కమిటీసూచనలు ఆమోదించాలి

ఆంధ్ర అసెంబ్లీ సభ్యులకు రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం విజ్ఞప్తి

తణుకు, మే 8

13 వ తేదీన మద్యనిషేధ చట్టంపై రామమూర్తి కమిటీ సూచనల గురించి జరుగనున్న చర్చలో అసెంబ్లీ సభ్యులు ప్రజాభిప్రాయా న్ననుసరించి ఆ కమిటీ సూచనలను ఆమోదించాలని రాష్ట్ర కల్లుగీత కార్మికసంఘంవారు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర గీత కార్మిక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. దాట్ల, సహాయ కార్యదర్శి శ్రీ జక్కంశెట్టి వెంకట్రావుగారలు చేసిన విజ్ఞప్తిలో ఈ విధంగా తెలిపారు.

మద్యపాన నిషేధచట్టం 22 లక్షల మంది గీత కార్మికుల ఉద్యోగ సమస్యకు సంబంధించినది. అంతేకాదు, ఏటా 6 కోట్ల ఆదాయానికి సంబంధించినది.ఈ సమస్యను ప్రజాభిప్రాయం దృష్ట్యాను ప్రభుశ్రేయస్సు దృష్ట్యాను పరిశీలించటంపోయి కాంగ్రెసు మొదలైన రాజకీయ పార్టీలు కేవలం దీనిని ఆధికార రాజకీయ దృష్టితో చూస్తున్నారు. పార్టీల ప్రతిష్ఠ ప్రధానంగా చూస్తున్నారు. ఆధికారంలో నున్న కాంగ్రెసు నాయకులు అసెంబ్లీలో ఈవిషయం గనుక తమ యిష్టానికి వ్యతిరేకంగా జరిగితే తాము ప్రభుత్వంనుండి తొలిగి తిరిగి ఎన్నికల జరుపుతామని బెదిరిస్తున్నారు. దీనితో కొంతమంది శాసనసభ్యులు భయపడి వారి ఆడుగుజాడల్లో నడవటానికి సంసిద్ధులవుతున్నారు. ఈ విధంగా మూడు రాజకీయాలే ఈ సమస్యలో ప్రధాన పాత్ర వహించుతున్నాయి. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు రాష్ట్ర శ్రేయస్సున్నకు విరుద్ధమని వేరే చెప్పనవసరం లేదు.

చట్ట వైఫల్యం

ఇక పోతే మద్యనిషేధచట్టం ఇంకా కఠినంగా అమలు జరుపుతానీ, అప్పుడు చట్టం జయప్రద మవుతుందని ఒకవాదన తెస్తున్నారు. త్రాగుడుకు మూలమైన ఆర్థిక సాంఘిక పరిస్థితులతో లగించనిదే విచ్ఛికంగా త్రాగుడు మానివేసే వాతావరణం కల్పించనిదే ఎన్ని కఠినపద్ధతులు అవలంబించినా ఈ దురలవాటు పోదని చరిత్ర అనుభవం; గత 7 సంవత్సరాల అనుభవం చెబుతోంది. ఆకస్మికంగా చేయటం మరింత లంచగొండితనం, చట్ట ఉల్లంఘన తత్వం పెచ్చుపెరగనివ్వటమే తప్ప వేరుకాదు.

కాంగ్రెసు మంత్రివర్గం నీరాశ అనుమతి యిస్తామంటూ ప్రకటించి ఈ సమస్యను "కప్పదాటు" చేయడానికి ప్రయత్నించింది. ఇది రామమూర్తి కమిటీ సూచనలను బుట్టదాఖలు చేయడానికి, స్వామి సీతారాంగారిని అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేయడానికి చేపిన ప్రయత్నమే మే. వైగా ప్రధాన మంత్రి నీరా యిస్తామంటె ఉపముఖ్యమంత్రి ఆదికూడా అమలు జరుపం అని మరొక ప్రకటన చేశారు.

బంజర్లు పంచి కల్లుగీత కార్మికులకు భృతి చూపుతామని మంత్రివర్యులు ఇటీవల అంటున్నారు. మద్యనిషేధం జరిగి 7 సంవత్సరాలైనా గీత కార్మికుల దిక్కు మొక్కు కనుక్కోని వీరు ఇప్పుడు భూములు పంచుతామనడం హాస్యాస్పదం. ప్రభుత్వం లెక్కలు ప్రకారం 14 లక్షల ఎకరాల బంజరు ఉపయోగపంచుతారట. ఈ బంజరు ఆసక్తి లక్షల మంది గీత కార్మికులకు పంచాలంటే ఒక్కొక్కరికి ఎకరా చొప్పున కూడా రాదు. ఇక ఉన్నదంతా ఉత్తుత్తి మాటలే. ఇక ఆచరణలో ఎన్ని కష్టనష్టాలు ఉంటాయో ఊహించుకోవచ్చు. ఇక ఈ బంజరు భూమి సాగుకు లాయక్తైనదా కాదా అనే ప్రశ్న ఉదయిస్తుంది. ఈ భూమి సాగుకు లాయక్తైనదని ప్రభుత్వం ఒప్పుకొన్నా, ఈ భూమిని సాగుచేసుకోవడానికి ఒక్కొక్కరికి ఎకరా చొప్పున యివ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోదు. ఎకరా భూమిని సాగుచేసుకోవడానికి ఒక్కొక్కరికి కనీసం 500 రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ ఖర్చు పెట్టడానికి ఎవరు ముందుకు వస్తారు? ఈ ఖర్చు పెట్టి ఎకరా భూమిని సాగుచేసుకొన్నా, ఆ భూమి ఎన్ని సంవత్సరాలు సాగుచేసుకోవడానికి యిస్తారు? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంటుంది. కాని భుక్తికి తోడ్పడదు. అందుచేత రామమూర్తి కమిటీ సూచనలను వెంటవే అమలు చేయుట ద్వారా రెండు పూటలా తిండిలేని గీత కార్మికులకు ఒక్క పూటైనా తిండి దొరుకుతుంది.

13 వ తేదీని ఆంధ్ర అసెంబ్లీలో ఈ విషయంపై జరుగు చర్చసంధర్భంలో ఆంధ్ర అసెంబ్లీ సభ్యులందరు పార్టీకి రాజకీయాలకు మాని ప్రజా హాంచి మనసుతో రామమూర్తి కమిటీ సూచనలను ఆమోదించాలని కోరుతున్నాం.

కేంద్ర వేతననిర్ణాయక సంఘం వారు సిఫారసుచేసిన జీతాలు

ప్రాథమికోపాధ్యాయులకు ఇవ్వాలని తూర్పు గోదావరిజిల్లా మహాసభ తీర్మానం

రాజమండ్రి, మే 5

కేంద్ర వేతననిర్ణాయక సంఘంవారిచే సిఫారసు చేయబడి, అమలుజరుగుతున్న జీతాలను ప్రాథమికోపాధ్యాయులకుకూడ వర్తింపచేయాలని కోరుతూ, ఇటీవల ఇచ్చట జరిగిన తూర్పు గోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభలో తీర్మానించ బడింది.

మహాసభ సన్నాహ సందర్భంలో కార్యకర్తలు 2818 మంది సభ్యులను చేర్పించెడమేగాక, ఆకర్షికంగా ప్రజల నుండి ఉపాధ్యాయుల నుండి సుమారు రు. 500/లు సేకరించి మహాసభవిజయానికి తోడ్పడ్డారు.

ఏప్రిల్ 24 వ తేదీ ఉదయం 8 గంటల నుండి రాజమండ్రి వీరేశలింగ ఆస్థికోన్నత పాఠశాలలో రాజమండ్రి తాలూకా ప్రతినిధుల సమావేశం జరిగింది. కార్యదర్శి నివేదిక ప్రతినిధులలో ఉత్సాహాన్ని కలిగించింది. కొద్దిమంది స్వార్థపరులు ఈ సుందర వాతావరణంలో సాగించవిచ్ఛిన్నకరధోరణి అరికట్టబడింది. ప్రశాంత వాతావరణంలో ఆ ఉదయపు కార్యక్రమం ముగిసింది. నూతన సంవత్సరానికి శ్రీ వై. సి. హెచ్. బాబురావుగార్ను అధ్యక్షులుగా, శ్రీ కనుపూరి సుబ్బారావు గారు కార్యదర్శిగా రాజమండ్రి తాలూకా కార్యవర్గం ఎన్నుకోబడింది.

మధ్యాహ్నము 2గంటలనుండి జిల్లా కాన్సిల్ల సమావేశం శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతను ప్రారంభించబడింది. శ్రీ లక్ష్మయ్యగారు ఉపాధ్యాయ ఉద్యమాన్ని సమీక్షిస్తూ, నిర్మాణయుతంగా సంఘాలు పనిచేస్తూ ఆందోళన సాగించవలసిన పాఠశాలలో వాటి ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. అనంతరం కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదిక కొద్ది సవరణలతో ఆమోదింపబడింది.

రాత్రి 8-30 గంటలనుండి కైఫ్లాసిక మహాసభ ప్రారంభించబడింది. ఆ సభకు సుప్రసిద్ధ నటులు అయిన డాక్టరు జి. రాజారావుగారు అధ్యక్షత వహించారు. కళారాధకులు శ్రీ బి. వి. నరసింహారావుగారు సభను ప్రారంభించారు. పెద్దలయందు అవినీతి తొలగినపుడే భావి పౌరులైన బాలురలో విజ్ఞాన వికాసాలు వెల్లివియస్తాయని ఉద్ఘాటించారు. చిరు మేధస్సుల నాట్యంచే చక్కని బాల గేయాలు పాడి శ్రోతల మానందపరిచారు.

ఆధ్యక్షులు మాట్లాడుతూ వైజ్ఞానిక కంగా విద్యా రంగంలో తగిన ప్రణాళిక కల్పించాలని ఉద్బోధించారు.

అనంతరం సేవనల్ హత్యారు ఎలిమెంటరీ బాలబాలికలకే నాటికలు, రామకృష్ణ లోను ఎలిమెంటరీ స్కూలు బాలికలచే గేయ నృత్యము, గోకవరం బాలురచే ప్రహసనము, బలభద్రపురం బాలికలచే సీతాకల్యాణం బుర్రకథ ప్రదర్శింపబడ్డాయి.

రెండవరోజు ఉదయం తిరిగి జిల్లా ప్రతినిధుల సమావేశంలో తీర్మానాలు చర్చించబడినవి. జిల్లాలోని అన్ని తాలూకాలనుండి దాదాపు 130 మంది ప్రతినిధులు యీ చర్చలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరందరీ ప్రాంతంనుండి కూడా యిద్దరు ప్రతినిధులు వచ్చారు.

నూతన సంవత్సరానికి శ్రీ కొరిపెల్ల వీరన్నచౌదరిగారు అధ్యక్షులుగా, శ్రీ యం. నరసింహస్వామిగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

సాయంత్రం 6 గంటలకు చెన్నుపాటి లక్ష్మయ్యగారి అధ్యక్షతను మహాసభ ప్రారంభించబడింది. ఆహ్వుత్తి భాస్కరమ్మగారు మహాసభను ప్రారంభిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యకావాలన్నారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరిగారు మాట్లాడుతూ, విద్యాశాఖలో ఉన్న అవినీతిని తొలగించాలన్నారు. అధ్యక్షులకుదిపలుకులతో సభముగిసింది.

తీర్మానాలు

మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని ఉపసంహరించుకోవాలి. రద్దుచేయబడిన ఉపాధ్యాయుల సర్టిఫికెట్లను పునరుద్ధరించాలి. సెంట్రల్ పేకమిషన్ వారు సిఫారసు చేసిన జీతాలు ప్రాథమికోపాధ్యాయులకు అమలుపరచాలి. వాక్, సభా, సంఘ, పత్రికా స్వాతంత్ర్యాలకు గ్యారంటీ ఇచ్చి విద్యానిబంధనలను అందుకు అనుగుణంగా మార్చాలి. పంచాయితీబోర్డు సభ్యులుగా ఎన్నికైన ఉపాధ్యాయులకు ఉద్యోగ, జీతాలు గ్యారంటీ చేయాలి. ఉపాధ్యాయులు తమకిష్టమైన రాజకీయాలపై విశ్వాసం కలిగివుండి, వాటిని శాంతియుతంగా ప్రజలలో ప్రచారం చేసుకోనివ్వాలి.

చోడారం

జనగామ తాలూకా చోడారం గ్రామంలో ఏప్రిల్ 29 న కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన 400 మందితో బహిరంగసభ జరిగింది. శ్రీ జి. మోహన్ రెడ్డి గారు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఉపకారాలకు బదులు అపకారాలు చేస్తూ ఏ విధంగా ప్రజావ్యతిరేకులకు తోడ్పడు తూందో వివరించారు.

పిదప శ్రీ వీరయ్యగౌడుగారు స్థానిక సమస్యలు తీసుకొని పోలీసులయొక్క దురాగతాలనుఖండించుతూ, రైతుసంఘ ఆశయాన్ని తెలుపుతూ రైతుసంఘంలో చేరుటకై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పెలిగండ్ల పిర్కాలో చలిజ్వరాల తీవ్రత

265 మందికి జబ్బుచేయగా 80 మంది మరణం

పాపిరెడ్డిపల్లె, మే 6

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా పెలిగండ్ల పిర్కాలో పందువనాగుల వరం, గన్నవరం, పెలిగండ్ల మున్నగు గ్రామాలలో చలిజ్వరాలవల్ల 80 మంది చనిపోయారు.

పందువనాగులవరం గ్రామంలో ప్రతి యింటిలోను వ్యాధి వ్యాపించింది. జబ్బుచేసిన మనిషికి మంచినీళ్లిను యిచ్చే దిక్కులేకుండా వుంది. ఈ గ్రామములో 260 మందికి జబ్బు చేసింది. 40 మంది చనిపోయారు. గన్నవరం వూళ్ళో 50 మందికి జబ్బుచేసింది; 30 మంది చనిపోయారు. పెలిగండ్లలో 15 మందికి జబ్బువచ్చి 10 మంది చనిపోయారు.

ఇంతవరకు ప్రభుత్వము తరపున డాక్టర్లుగాని, హెల్త్ సిడిపార్టుమెంటు వాళ్ళుగానివచ్చి చూచిపోయిన పాపాన పోలేదు.

వ్యాధిలక్షణాలు : రెండురోజులు చలిజ్వరము వస్తుంది. మూడవ రోజున చలిలేకుండా జ్వరము వస్తుంది. తరువాత వాంతులు, పునికిరింతలుపుట్టి, వారంగోజులలో చనిపోవడం సంభవిస్తున్నది.

తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ మేడం శివరామశెడ్డిగారు ఈ విషయాన్ని గురించి జిల్లాకలెక్టరు,జిల్లా మెడికల్ ఆఫీసరుగార్లకు, కోవూరు శాసనసభ్యులైన శ్రీబసవారెడ్డి లకు తెలియజేశారు.

సమ్మె చేస్తున్న బీడి కార్మికులపై పోలీసు దౌర్జన్యం

నెల్లూరులో

నెల్లూరు, మే 6

గత నాల్గురోజులుగా సమ్మెచేస్తున్న బీడి కార్మికులపై పోలీసులు దౌర్జన్యం చేశారు. బీడి కార్మిక గిల్డ్స్ 18 మంది కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి సమ్మెపరిష్కరించవలసిందిగా కోరుతూ సత్యాగ్రహం ప్రారంభించారు. ఇందుపై పోలీసులు వలంటీర్లను బూటుకాళ్ళతో తన్ని, రొమ్ములపై తీవ్రంగా కొట్టి హింసించారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో పలువురు పుకప్రముఖులు మాట్లాడుతూ బీడి కార్మికుల కోర్కెలను బలపర్చారు. ఇందులో మోటూరు కార్మికనాయకులు శ్రీ సి. వి. నరసింహం, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, ఇంకా తెదితెలుపు ఉన్నారు. సమ్మె వెంటనే పరిష్కరించాలని కలెక్టరుకు తంతి యివ్వబడింది. ఒక హౌర కమిటీ కూడా ఏర్పరచబడింది. పిమ్మట 600 మంది బీడీ కార్మికులు నగరవీధులలో ప్రదర్శన చేశారు.

పొగాకు పన్ను తగ్గింపు

డిమాండునోటీసులు జారీచేసిన రైతులకు కూడా వర్తింప చేయాలని అభ్యర్థన

దాచేపల్లి, మే 8

గుంటూరుజిల్లా దాచేపల్లి తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ యం. సాగిరెడ్డిగారు యిలా వ్రాస్తున్నారు:

గత సంవత్సరం పంట తాలూకు పొగాకు నిల్వలు ఎక్కువగా అమ్మకం గాక నిల్చిపోయినందున రైతాంగం, వ్యాపారస్థులు, పార్లమెంటు అసెంబ్లీ సభ్యుల ఆలోచన ఫలితంగా పొగాకు పన్ను మీద తగ్గింపు యిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందువల్ల కొంతమంది వ్యాపారస్థులు ఈ తగ్గింపు నిల్వలకు వర్తింపచేయమని కోరుతూ డిమాండు నోటీసులు యిచ్చియున్నారు. అందువల్ల యీ ఆర్డునెన్సు ప్రకారం చిన్నరైతులందరూ యీ పన్ను తగ్గింపు అనుభవించుకోవడానికి వీలుగా ఈ ఆర్డునెన్సు ప్రకారం డిమాండు నోటీసులు యిచ్చిన రైతులకు కూడా వర్తింపచేయాలని అభ్యర్థన.

పొగాకు అంతటికీ అది డిమాండు మీద వున్నా లేకపోయినా వున్నా ఈ పన్ను తగ్గింపు అనుభవించేట్లు ప్రభుత్వం ఆర్డునెన్సు మార్పుచేయాలని యిందుకోసమై రైతులు, పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

విజయవాడ విశేషాలు

ట్రాఫిక్ నిబంధనలు : పట్టణపౌరప్యూనిస్టుకమిటీ సూచనలు

విజయవాడ, మే 6

ఇటీవల విజయవాడలో ప్రవేశపెట్టబడిన కొన్ని ట్రాఫిక్ నిబంధనను సవరించాలని కోరుతూ పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుగారివిధంగా ఒక ప్రకటనచేశారు.

విజయవాడలో గత రెండు, మూడు వారాలుగా కొన్ని కొత్త ట్రాఫిక్ నిబంధనలను అమలు పరుస్తున్నారు. అందులో ముఖ్యంగా లాలబ్రిడ్జిద్వారా బండ్లు పోకూడదనేది ముఖ్యం. అలాగే బీసెంటురోడ్డుమోద ఒక ప్రక్కదారి ముఖ్యమే. కాని వీటిని విధించేటప్పుడు మంచి, చెడ్డలన్నీ సాకల్యంగా చర్చించి తగు నియమాలను విధించాల్సి వుండగా పట్టణంలో ప్రజలకు ప్రాతినిధ్యంవహించే రాజకీయ సంస్థలను గాని, వర్తక, కార్మిక సంస్థలకు గాని సంప్రతించకుండా విధించటం చాల ఆక్రమం.

ముఖ్యంగా, లాలబ్రిడ్జి ద్వారా బండ్లు రాకూడదని నిషేధించటం అతికిష్ట పరిస్థితులను కల్పిస్తోంది. వందలాది బండ్లు ప్రతినిత్యం ఆటు యిటు సరుకులు రవాణా చేస్తుంటాయి. వున్న వాటిలో యిరుక్కుపోయి దగ్గర దారి, అందువలన వందలాది బండ్లు రోజూ అయిదారు ట్రిప్పు లు వేసుకుంటూ కాలం గడుపుకుంటున్నారు. సరుకులు రవాణా జాప్యంగా వుండేది. కాని యిప్పుడు యీ కొత్త నిబంధనవల్ల బండ్లన్నీ పవర్‌హౌస్ వద్దనున్న గేటు ద్వారా వెళ్ళవలసి వచ్చేటప్పటికి యీ క్రింది చిక్కులు వీర్పడ్డాయి.

1. రెండు మూడు ఫర్లాంగుల దూరానికి బదులు రెండు, మూడు మైళ్ళు తిరగవలసి వచ్చింది. అందుచే ప్రతిబండి ఒకటి, రెండు ట్రిప్పులకంటె హెచ్చు తిరగలేక పోతున్నాయి. అందుచే రాబడి తగ్గిపోయి, ఎద్దులు, మనిషి ఖర్చులకు ఏమాత్రం చాలని పరిస్థితి వీర్పడింది.

విపరీత కాలవ్యయం

దీనికితోడు బ్రాడ్‌గేజి, మోటరు గేజి రైలుబండ్లు ఎల్లప్పుడు తిరుగుతూ, గేటు సర్వసాధారణంగానూ ఒక్కొక్కప్పుడు అరగంటకుపైగా మూసివేయటం, ఒకవైపు బందరు కాల్వవంతెనవరకు, రెండోవైపు పీనుగులవంతెనదాటి గూడ్సు బండ్లు నిల్చివలసి వస్తోంది. దూరం హెచ్చుగావటంతోపాటు, గేటు మూయటం వల్ల మరికొంతంట అవసరంగా నిలబెట్టవలసి వస్తోంది.

2. తమ సరుకులు రవాణా త్వరగా చేసుకోవాలనే వారికి పైన చెప్పిన కారణాలవల్ల చాల ఆలస్యం జరుగుతూంది. పైగా ట్రిప్పుకు ఎక్కువ కిరాయి కూడా యిచ్చుకోవలసి వస్తోంది.

అందువలన వందలాది బండ్లవారికి వేలాది వర్తకులకు ఈనిబంధనవల్ల కష్టనష్టాలు కలుగుతున్నాయి.

3. ఈ బాధ పడలేక, పోలీసుబీటు తొలగినప్పుడు ఎవరైనా బండ్లవాడు తెలిసో, తెలియకో బ్రిడ్జిగుండా రిక్కు ర్తిగా వస్తుంటే, ఆక్కడక్కడ పోలీసులు కేసులు బనాయిస్తామని బెదిరించి మామూళ్లు వసూళ్ళు చేయటం అవుడు కాదు.

ఈపై దుస్థితిని తొలగించటానికి యీక్రింది సూచన గమనించాలి. దానిని పోలీసు అధికారులు, ట్రాఫిక్ బోర్డు త్వరలో పరిశీలించి, ఆ విధంగా సవరించ గోరుతున్నాం.

లాలబ్రిడ్జిపండా 24 గంటలలోనూ కొన్ని గంటలలో - అంటే షుమారు ఉదయం 6 నుండి 9 వరకు-సాయంత్రం 5 నుండి 8 వరకు ట్రాఫిక్ చాలాబాస్తిగా వుంటుంది. పోలీసు అధికారుల దగ్గర నున్న ట్రాఫిక్ లెక్కలనుబట్టి యీ హెవ్వి ట్రాఫిక్ గంటలు తీయిదారుకు మించకుండా నిర్ణయించాలి. ఆ గంటలలో మాత్రం యీ బండ్లు ఆ మార్గాలద్వారాపోవడని నిషేధించినట్లయితే మిగతా 18 గంటలలోనుసరుకులరవాణా బండ్లు, యితర గ్రామాల నుండి వచ్చే బండ్లు స్వేచ్ఛగా పోనివ్వాలి. ఆవిధంగా చేసినట్లయితే, అటు ట్రాఫిక్ దృష్ట్యిగం నుండి, యిటు బండ్ల కార్మికులు, వర్తకులు, రవాణా ఏజంట్లకు తేలు వ్యక్తులు, వ్యాపారం సక్రమంగా జరుపుకొనుటకు అవకాశం ఏర్పడుతుంది.

అలాగే, బీసెంటు రోడ్డుమోద రవీంద్రకాల్వ బ్రిడ్జినుండి అన్సారీపార్కువరకు ఒకవైపు రూదారిగా ప్రకటించారు. యిది అవసరమయిన నిబంధనే కాని సైకిళ్ళకుగూడ యీ నిబంధనలోనికి చేర్చవలసిన అవసరంలేదు. సైకిళ్లనుమినహాయించినందువల్ల ట్రాఫిక్ యిబ్బంది ఏమీ వెరుగదు.

అందుచే యీ పై రెండు మార్పులు అవసరంగా చేయాలని, పట్టణంలోని కర్షక, కార్మిక, బండ్ల సంఘాలువారు తీవ్రఆందోళన చేయవలసిందిగా కోరుతున్నాం.

పట్టణ ప్రయోజనాలకొరకు వీర్పడ్డ బండ్ల ట్రాఫిక్ బోర్డులలో బాధ్యతగల సంస్థలకుగాని, చివరకు పట్టణ కాసవ సభ్యునికిగాని సభ్యత్వం యివ్వకపోవటం చాల శోచనీయం. ప్రజలు విశ్వాసముంచిన సంస్థలకు గాకుండా ప్రజలతో నిత్య సంబంధం లేనివారితో యీ ట్రాఫిక్ బోర్డులు వీర్పాటుచేస్తే యిలాంటి నిర్ణయాలే వస్తుంటాయి. కనుక ట్రాఫిక్‌బోర్డును విస్తృతంచేసి ప్రజాసంస్థలకు, కాసనసభ్యులకు అందులో అవకాశం కల్పించేవిధముగా అధికారులు ఆలోచించటం అత్యవసరం.

లింగంగుంటి అగ్రహారం పంచాయితీబోర్డు

కొత్తగా ఎన్నికలు జరిపించాలని గ్రామస్థుల తీర్మానం

నర్సారావుపేట, మే 8

ఇచ్చటికి అరమైలు దూరంలోగల లింగంగుంట అగ్రహారం గ్రామంలో మొన్న జరిగిన గ్రామస్థుల బహిరంగసభకు శ్రీ నరెద్దుల లింగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ యన్నం వీరారెడ్డిగారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీబోర్డు అధ్యక్షుని అవినీతికర విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. బోర్డు అధ్యక్షుడు విదువందల రూపాయల పనిమాత్రమే చేయించి రెండువేల రూపాయలు ఖర్చువ్రాశారని, మెంబరిటీసభ్యులతో నిమిత్తం లేకుండా ప్రత్యేకాధికారులను వినియోగించుకొని పై అధికారులతో రాజీపడి ప్రజలసొమ్మును దుర్వినియోగ పరుస్తున్నారని చెప్పారు.

తరువాత పంచాయితీబోర్డును రద్దుచేసి స్పెషల్ ఆఫీసరును వేసి, వెంటనే కొత్త ఎన్నికలు జరపాలని హాజరయిన ప్రజలంతా ఏకగ్రీవంగా తీర్మానించారు.

విజయవాడ : (857.1 మీటర్లలో) ఉదయము : 6-55 స్వాగతము; 7-0 (తె. వా.); 7-15 ఉదయగానం; 8-0 (ఆం. వా); 1-0 మహిళా మండలి; 1-40 (హిం. వా.); 1-50 (తె. వా.); 4-0 గానసుధ; 5-30 వీణ; 6-15 ప్రాంతీయవార్తలు 6-25 లలిత గీతము; 6-30 గ్రామసీమ; 7-0 (తె. వా.); 7-15 గ్రామసీమగీతావళి; 7-30 వాద్యఝంఝము; 7-45 గీతావళి; ఆర్. బాలసరస్వతీదేవి; 8-0 వీణ; 8-30 ఎమ్. వేదవతూరి; 9-0 (ఆం. వా); 9-30 సమాప్తి.

రేడియో

మే 11 మం॥వారం

మద్రాస్(బి) : (270.8 మీటర్లలో) ఉదయం 6-55 స్వాగతం 7-0 (తె. వా.); 7-15 ఉదయగానము; 12-0 కార్మికులకు; 1-0 పి. ఎస్. వేదాచలం: 1-30 (ఆం. వా); 1-40 గీతమంజరి; 1-50 (తె. వా.); 2-0 సారంగి; 6-15 ప్రాంతీయవార్తలు 6-25 లలిత గీతము; 6-30 గ్

భార్యా భర్తల పరస్పర అమోద అంగీకారంతో విడాకులకు అవకాశం

వివాహాల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 8

పరస్పరాంగీకారంతో భార్యా భర్తలు విడాకులిచ్చుకోనవచ్చును అనే అంశాన్ని జతచేర్చి రాజ్య సభవారు నేడు ప్రత్యేక వివాహాల బిల్లును ఆమోదించారు.

బిల్లుపై చర్చను ఈరోజే ముగించాలనే పట్టుదలతో, సభానాయకుడు మధ్యాహ్నం భోజనంకూడా సమావేశం జరిపి నాలుగున్నరగంటలపాటు చర్చించారు. ఈ బిల్లుపై రాజ్యసభలో మొత్తం ఏడురోజులపాటు చర్చ జరిగింది.

ఈ బిల్లుకు రాజ్యసభవారికి సరిపడని కొన్ని సవరణలు ప్రజాసభలో రాకుండా, కనుక ఉభయసభల సంయుక్త సమావేశంలో బిల్లుపై అంతిమ చర్చ జరగాలని కొంతమంది సభ్యులు సూచించారు.

భార్యాభర్తలుభయులూ పరస్పరాంగీకారంతో విడాకులిచ్చుకొనవచ్చునని బి. కె. ఘోష్, పుచ్చలపల్లి సుందరయ్య, గాస్టన్ ప్రభృతులు ప్రవేశపెట్టిన సవరణమీద వోటింగు జరిగింది. సవరణకు అనుకూలంగా 57 వోట్లు ప్రతికూలంగా 45 వోట్లు వచ్చాయి. అయితే వివాహం అయిన మూడు సంవత్సరాలలోగా విడాకులిచ్చుకోవడానికి వీలులేదు అన్న అంశాన్ని సడలించడానికి సభవారు అంగీకరించలేదు.

బిల్లు మూడవ పఠనంపైజరిగినచర్చకు న్యాయ శాఖామంత్రి శ్రీ బిశ్వాస్ జవాబిస్తూ యువతీ యువకులు భవ్యతను ఆత్మనిగ్రహాన్ని పరిహించి ఈ బిల్లు వల్ల లాభం పొందగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. యువతీ యువకులు సక్రమంగా ప్రవర్తించినవాడు దేశమంతా ఈ బిల్లుపైన అభిమానం వీర్పడగలదనీ, కాగా ఆరోజునుంచే భాగ్యం బహుశా తనకులభ్యంకాపోయినా ఆటువంటి రోజు రాగలదనే ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ముఖ్యంగా పాడవకుండా సభ్యులందరికి స్వేచ్ఛగా అభిప్రాయం ప్రకటించే అవకాశం యిచ్చినందుకు శ్రీ సుందరయ్యగారు ప్రభుత్వాన్ని అభినందించారు. దీన్ని అభ్యుదయకరమైన బిల్లుగా తయారు చేయడానికి అన్ని వర్గాల సభ్యులూ చేసిన ప్రయత్నాన్ని ప్రస్తావించి, దీనివల్ల ప్రభుత్వానికి ధైర్యంచిక్కి ఇతర అభ్యుదయకర చట్టాలనుకూడా తేగలదని శ్రీ సుందరయ్యగారు అభిప్రాయం ప్రకటించారు.

చర్చ వివరాలు

ఉదయం జరిగిన చర్చలో వివాహాలు రద్దుకావడం పరిస్థితులను వివరించే 25 వ సూత్రానికి కొన్ని సవరణలు వచ్చాయి. వధూవరుల లుభయులలోనూ ఎవరికైనా అంటురోగ రూపంలో సుఖరోగాలుంటే అట్టి వివాహం జరగడానికి వీలులేదు అన్న అంశాన్ని సూత్రంనుంచి తొలగించారు. ఇది విడాకులకు కారణం కావడమును కాని అసలు వివాహమే జరగడానికి వీల్లేదనడం సబబుకాదు అన్న శ్రీ పి. టి. లూగా (కాం-బొంబాయి) వాదనతో న్యాయశాఖా మంత్రి ఏకీభవించారు.

ఆ తర్వాత విడాకులకు సంబంధించిన 26 వ సూత్రం చర్చకు వచ్చింది. మూడేళ్లలోగా విడాకుల ఆర్జీలు పెట్టకొనరాదని బిల్లులోవుంది. ఈ కాలపరిమితిని తగ్గించే సవరణ లనేకం వచ్చాయి.

వివాహ సంస్థతో వేళాకోళాలు ఆడ్డానికి వీలులేకుండా దగిన కట్టుదిట్టాలుచేస్తూనే విడాకుల పద్ధతిని సులభతరం చేయాలని శ్రీ సుందరయ్యగారు వాదించారు. సుందరయ్యగారు కూడా ఈ 26వ సూత్రానికి ఒకసవరణ ప్రతిపాదించారు.

తర్వాత భార్యాభర్తల ఉభయుల పరస్పరాంగీకారంలో విడాకులు ఇచ్చుకొనవచ్చున్న సవరణకు అనుకూలంగా 57 ప్రతికూలంగా 45 వోట్లురచ్చాయి. కనుక ఆసవరణ నెగ్గింది. మిగతా సవరణలను సభవారు తిరస్కరించారు.

విడాకుల కాలపరిమితి - 3 సంవత్సరాలకు బదులు ఒక సంవత్సరమే ఉండాలని 27 వ సూత్రానికి శ్రీ ఎస్. ఎస్. బుద్ధా తెచ్చిన సవరణ వీగిపోయింది.

పాతచింపుల పునర్వివాహం

ఒకసారి వివాహం రద్దుఅయిన తర్వాత తిరిగి అన్యోన్యులే వివాహం ఆడదలచుకొంటే పట్టుదలతో, సభానాయకుడు మధ్యాహ్నం భోజనంకూడా సమావేశం జరిపి నాలుగున్నరగంటలపాటు చర్చించారు. ఈ బిల్లుపై రాజ్యసభలో మొత్తం ఏడురోజులపాటు చర్చ జరిగింది.

ఈ బిల్లుకు రాజ్యసభవారికి సరిపడని కొన్ని సవరణలు ప్రజాసభలో రాకుండా, కనుక ఉభయసభల సంయుక్త సమావేశంలో బిల్లుపై అంతిమ చర్చ జరగాలనీ కొంతమంది సభ్యులు సూచించారు.

భార్యాభర్తలుభయులూ పరస్పరాంగీకారంతో విడాకులిచ్చుకొనవచ్చునని బి. కె. ఘోష్, పుచ్చలపల్లి సుందరయ్య, గాస్టన్ ప్రభృతులు ప్రవేశపెట్టిన సవరణమీద వోటింగు జరిగింది. సవరణకు అనుకూలంగా 57 వోట్లు ప్రతికూలంగా 45 వోట్లు వచ్చాయి. అయితే వివాహం అయిన మూడు సంవత్సరాలలోగా విడాకులిచ్చుకొనడానికి వీలులేదు అన్న అంశాన్ని సడలించడానికి సభవారు అంగీకరించలేదు.

బిల్లు మూడవ పఠనంపైజరిగినచర్చకు న్యాయ శాఖామంత్రి శ్రీ బిశ్వాస్ జవాబిస్తూ యువతీ యువకులు భవ్యతను ఆత్మనిగ్రహాన్ని పరిహించి ఈ బిల్లు వల్ల లాభం పొందగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు. యువతీ యువకులు సక్రమంగా ప్రవర్తించినవాడు దేశమంతా ఈ బిల్లుపైన అభిమానం వీర్పడగలదనీ, కాగా ఆరోజునుంచే భాగ్యం బహుశా తనకులభ్యంకాపోయినా ఆటువంటి రోజు రాగలదనే ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ముఖ్యంగా పాడవకుండా సభ్యులందరికి స్వేచ్ఛగా అభిప్రాయం ప్రకటించే అవకాశం యిచ్చినందుకు శ్రీ సుందరయ్యగారు ప్రభుత్వాన్ని అభినందించారు. దీన్ని అభ్యుదయకరమైన బిల్లుగా తయారు చేయడానికి అన్ని వర్గాల సభ్యులూ చేసిన ప్రయత్నాన్ని ప్రస్తావించి, దీనివల్ల ప్రభుత్వానికి ధైర్యంచిక్కి ఇతర అభ్యుదయకర చట్టాలనుకూడా తేగలదని శ్రీ సుందరయ్యగారు అభిప్రాయం ప్రకటించారు.

చర్చ వివరాలు

ఉదయం జరిగిన చర్చలో వివాహాలు రద్దుకావడం పరిస్థితులను వివరించే 25 వ సూత్రానికి కొన్ని సవరణలు వచ్చాయి. వధూవరుల లుభయులలోనూ ఎవరికైనా అంటురోగ రూపంలో సుఖరోగాలుంటే అట్టి వివాహం జరగడానికి వీలులేదు అన్న అంశాన్ని సూత్రంనుంచి తొలగించారు. ఇది విడాకులకు కారణం కావడమును కాని అసలు వివాహమే జరగడానికి వీల్లేదనడం సబబుకాదు అన్న శ్రీ పి. టి. లూగా (కాం-బొంబాయి) వాదనతో న్యాయశాఖా మంత్రి ఏకీభవించారు.

ఆ తర్వాత విడాకులకు సంబంధించిన 26 వ సూత్రం చర్చకు వచ్చింది. మూడేళ్లలోగా విడాకుల ఆర్జీలు పెట్టకొనరాదని బిల్లులోవుంది. ఈ కాలపరిమితిని తగ్గించే సవరణ లనేకం వచ్చాయి.

వివాహ సంస్థతో వేళాకోళాలు ఆడ్డానికి వీలులేకుండా దగిన కట్టుదిట్టాలుచేస్తూనే విడాకుల పద్ధతిని సులభతరం చేయాలని శ్రీ సుందరయ్యగారు వాదించారు. సుందరయ్యగారు కూడా ఈ 26వ సూత్రానికి ఒకసవరణ ప్రతిపాదించారు.

తర్వాత భార్యాభర్తల ఉభయుల పరస్పరాంగీకారంత